జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
మహబూబాబాద్
శుక్రవారం 17-4-2026 పేజీలు : 8



# మొక్కజొన్నకు దక్కని మద్దతు ధర



మహబూబాబాద్, ఏప్రిల్ 16 :

జిల్లాలో మార్క్‌ఫెడ్ ద్వారా మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయకపోవడంతో రైతులకు మద్దతు ధరలు దక్కడం లేదు. దీంతో రైతులు పెద్దఎత్తున నష్టపోతున్నారు. పంట చేతికి వచ్చి పదిహేను రోజులు గడుస్తున్నా కూడా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయకపోవడంతో రైతులు అయిన కాడికి విక్రయించుకుంటున్నారు. 2025-26సంవత్సరానికి గాను కేంద్ర ప్రభుత్వం మొక్కజొన్న పంటకు క్వింటాలుకు 2,400రూపాయల మద్దతు ధర ప్రకటించింది. గత ఏడాది కంటే ఈ ఏడాది క్వింటాలుకు ప్రభుత్వం 175రూపాయలు పెంచింది. కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయక పోవడంతో రైతులకు మద్దతు ధరలు దక్కడం లేదు. పంట అంతా దళారుల పాలవుతున్నది. తమ అవసరాల కోసం పలువురు రైతులు దళారులకు పంటను విక్రయిస్తున్నారు. దళారులు క్వింటాలుకు మక్కలకు 1700నుంచి 1750రూపాయలు చెల్లిస్తున్నారు. దీంతో రైతులకు క్వింటాలుకు 650నుంచి 700 రూపాయల వరకు నష్టం వాటిల్లుతున్నది. గడిచిన ఐదేళ్ల నుంచి పోలిస్తే ఈ ఏడాది జిల్లాలో మొక్కజొన్న సాగు విస్తీర్ణం పెరిగింది. ప్రతి ఏటా 9వేల నుంచి 12వేల ఎకరాలకు మించకుండా రైతులు మొక్కజొన్న పండించారు. కానీ ఈ ఏడాది యాసంగి సీజన్‌లో మాత్రం జిల్లా వ్యవసాయ శాఖాధికారులు 18,940ఎకరాల్లో మొక్కజొన్న సాగు చేయనున్నారని అంచనా వేశారు. కానీ అంతకుమించి 24,582ఎకరాల విస్తీర్ణంలో రైతులు సాగు చేశారు.

## సమన్వయంతోనే అభివృద్ధి సాధ్యం

### -మండల ప్రత్యేక అధికారి జినుగు మరియన్న



నెల్లికుదురు ఏప్రిల్ 16,(ప్రజాజ్యోతి):

అధికారులు, ప్రజాప్రతినిధుల సమన్వయంతో నే గ్రామ, మండల అభివృ ద్ధి సాధ్యమౌతుందని మండల ప్రత్యేక అధికారి జినుగు మరియన్న అభిప్రాయం వ్యక్తంచేశారు. ప్రజా ప్రతినిధులు, మండల, గ్రామస్థాయి అధికారుల తో గురు వారం మండల కేంద్రంలోని అమూల్య గార్డెన్ లో తహసిల్దార్ చందా నరేష్, ఎంపీడీవో సింగారపు కుమార్ సంయుక్తంగా సమావేశం “ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక” 99 రోజుల ప్రణాళిక సర్పంచులు ఉపసర్పంచుల తో నిర్వహించగా ఈ సందర్భంగా మరియన్న ముఖ్యఆతిదిగాపాల్గొని మాట్లాడుతూ. “రైసింగ్ తెలంగాణ”లో భాగంగా రాష్ట్రాన్ని మన ప్రభుత్వం దేశంలోనే అభివృద్ధిలో అగ్రగామిగా నిలపాలనే లక్ష్యంతో పని చేస్తుం దని తదను గుణంగా ప్రజా ప్రతినిధులు అధికారులు సమన్వయంతో పని చేస్తేనే అది సాధ్యపడుతుందన్నారు.పల్లెటూర్లు పట్టణా లకు పట్టుకొమ్మలు అన్న చందంగా

## పల్లెలప్రగతికి ప్రణాళికలు రూపొందించుకోవాలి

### తొర్రూరు ఆర్డీవో గణేష్



తొర్రూరు, ఏప్రిల్ 16 (ప్రజాజ్యోతి):
పల్లెల ప్రగతికి ప్రణాళికలు రూపొందించుకోవాలని తొర్రూరు ఆర్డీవో గణేష్ తెలిపారు. మండలంలోని వెలికట్ట శివారు శ్రీనివాస గార్డెన్ లో ప్రజా పాలన- ప్రగతి ప్రణాళికలో భాగంగా గురువారం మండల స్థాయి సమావేశం నిర్వహించారు. మండలంలోని ఆయా గ్రామాల సర్పంచులు, ఆయా శాఖల అధికారులు హాజరైన సమావేశంలో వ్యవసాయం, ఆరోగ్యం, సంక్షేమం, విద్యా రోడ్డు భద్రత, స్త్రీ, శిశు సంక్షేమం తదితర అంశాలపై చర్చించారు.

# మరిపెడలో చెరువులో మృతదేహం లభ్యం

**మరిపెడ,ఏప్రిల్17(ప్రజాజ్యోతి):**
నాలుగు రోజులుగా అదృశ్యమైన వ్యక్తి చెరువులో మృతదేహంగా



బయటపడిన ఘటన మహబూబాబాద్ జిల్లా మరిపెడ మున్సిపల్ కేంద్రంలో గురువారం వెలుగు చూసింది.స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం, మరిపెడ మున్సిపాలిటీకి చెందిన తమ్మేనబోయిన వీరన్న(40)మూడు రోజుల క్రితం చేపల చెరువుకు కాపలాగా వెళ్లి తిరిగి ఇంటికి రాలేదు. ఈ క్రమంలో ఆయన గల్లంతైనట్లు కుటుంబ సభ్యులు గుర్తించారు. గురువారం ఉదయం మరిపెడ శివారులోని నల్ల చెరువులో మృతదేహం తేలియాడుతుండటాన్ని స్థానికులు గమనించి వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని బయటకు తీశారు.అనంతరం మృతదేహాన్ని పోస్ట్‌మార్టం నిమిత్తం మార్చురీకి తరలించి, కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

# కేసముద్రం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ విద్యార్థులకు సర్టిఫికెట్ల ప్రధానం

**విద్యార్థులు సమాజ సేవలో ముందుండాలి: ప్రిన్సిపాల్ డాక్టర్ డి. రాజు**





**కేసముద్రం, ఏప్రిల్ 16(ప్రజాజ్యోతి):**కేసముద్రం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురువారం ఇటీవలే కేసముద్రం మండలం కొత్తూరు గ్రామంలో నిర్వహించిన ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరంలో పాల్గొన్న విద్యార్థిని, విద్యార్థులకు ప్రిన్సిపాల్ డాక్టర్ డి. రాజు గారు సర్టిఫికెట్లు అందజేశారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాల్లో పాల్గొనడం ద్వారా సమాజంలోని రుగ్మతలను అర్థం చేసుకుని, ప్రతి ఒక్కరూ తమ వంతు సహాయంతో సమాజానికి సేవలు అందించాలని సూచించారు. ఎన్ఎస్ఎస్ ద్వారా పొందిన సర్టిఫికెట్లు విద్యార్థుల ఉన్నత విద్యాభ్యాసానికి ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ రమేష్ నాయక్, అధ్యాపకులు మైసయ్య, ప్రవీణ్ కుమార్, రాజు, యాదగిరి, రవి, రమాదేవి, మున్ని, మంజుల, సలీం తదితరులు, అలాగే బోధనేతర సిబ్బంది మరియు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# గుట్టయ్య గౌడ్ త్వరలో కోలుకొని ప్రజా క్షేత్రం లోకి రావాలి

**లిగుట్టయ్య గౌడ్ ను పరామర్శించిన జె ఎం ఎం నేతలు**

**నెల్లికుదురు, ఏప్రిల్ 16,(ప్రజాజ్యోతి):**కాంగ్రెస్ కిసాన్ సెల్ రాష్ట్ర



కోఆర్డినేటర్ నైనాల గ్రామ మాజీ ఎంపిటిసి పెరుమాళ్ల గుట్టయ్య గౌడ్ త్వరలో కోలుకొని ప్రజాక్షేత్రంలోకి రావాలని జాతీయ మాలమనాడు కార్యద ర్శి అశోద భాస్కర్, మహబూబాబాద్ జిల్లా ఇంచార్జి కందుకూరి వెంకటాద్రి ఆకాంక్షిం చారు.గురువారం అనారోగ్య కారణాల నిమిత్తం వరంగల్ లోని సంరక్ష హాస్పిటల్ లో చికిత్స తీసుకుంటున్న గుట్టయ్య గౌడ్ ను ఇరువురు నేతలు పరమార్శించి యోగక్షే మాలు తెలుసు కున్నారు,అనంతరం వారు మాట్లాడు తూ,అనునిత్యం ప్రజలక్షేమం కోసం పరితపించే నాయకు డుగా ప్రజల మధ్య తిరిగేవాడని అలాంటి నాయకుడు త్వరలో కోలుకొని వబుధవారం జాతీయ మాల మానా డు కార్యదర్శి ఆశోద భాస్కర్, మహబూ బాబాద్ జిల్లా ఇన్చార్జి కందుకూరి వెంకటాద్రి పరామర్శించి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు.గుట్ట య్య గౌడ్ త్వరగా ఆరోగ్యంగా కోలుకొని రావాలని కోరారు.

# ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక సమావేశంలో రసాబస

**బిఆర్ఎస్ ,కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ ల మధ్య వాగ్వివాదం**



**కురవి,ఏప్రిల్,16,(ప్రజా జ్యోతి):**
ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కురవి మండల సమావేశంలో రసాబస కురవి మండల సమావేశంలో బిఆర్ఎస్ ,కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ ల మధ్య వాగ్వివాదం డోర్నకల్ ఎమ్మెల్యే రామచంద్రునాయక్ పై బిఆర్ఎస్ సర్పంచ్ లు అర్థం లేని ఆరోపణలు చేస్తే సహించేది లేదంటు కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ లు,నాయకులు ఆగ్రహం వ్యక్తంచేశారు.ఈ సమావేశంలో ఆడిషనల్ కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో ఇరువురిని వారించి,ప్రజా సమస్యల పరిష్కారం కోసమే ఈ సమావేశం రాజకీయ వేదిక కాదని సమావేశాన్ని కొనసాగించారు.

# ఢిల్లీ పీఠంపై ‘మానుకోట’ విజయకేతనం

**.- రాజ్యసభ సభ్యుడిగా వేం నరేందర్ రెడ్డి ప్రమాణ స్వీకారం-భారత పార్లమెంట్‌లో ప్రతిధ్వనించిన తెలంగాణ గొంతుక**

**-రాజ్యసభలో అడుగుపెట్టిన ప్రజానేత.-తెలంగాణ భవన్‌లో వేం నరేందర్ రెడ్డిని శాలువాతో సత్కరించిన కాంగ్రెస్ నాయకుడు చిలువేరు సమ్మయ్య గౌడ్.-కేసముద్రం నుంచి ఢిల్లీ దాకా జన జాతర.. దేశ రాజధానిలో కదం తొక్కిన కాంగ్రెస్ శ్రేణులు.-సేవకు దక్కిన సమున్నత గౌరవం: అభివృద్ధి ప్రదాత ప్రస్థానంలో చారిత్రాత్మక మైలురాయి**



**కేసముద్రం, ఏప్రిల్ 16(ప్రజాజ్యోతి):**
దేశ రాజధాని నడిబొడ్డున మహబూబాబాద్ ఆత్మగౌరవ నినాదం మార్మోగింది. కేసముద్రం మట్టిలో పుట్టి, ప్రజా సమస్యలే ఊపిరిగా ఎదిగి, అంచెలంచెలుగా రాజకీయ శిఖరాలను అధిరోహించిన ధీశాలి, మాజీ శాసనసభ్యుడు, ముఖ్యమంత్రి రాజకీయ సలహాదారు వేం నరేందర్ రెడ్డి గురువారం రాజ్యసభ సభ్యుడిగా ప్రమాణ స్వీకారం చేశారు. భారత ప్రజాస్వామ్య దేవాలయం సాక్షిగా ఆయన బాధ్యతలు స్వీకరిస్తుంటే, తెలంగాణ రాజకీయ యవనికపై ఒక అద్భుత ఘట్టం ఆవిష్కృతమైంది.లిఅభివృద్ధి ప్రదాతకు నీరాజనం: చిలువేరు సమ్మయ్య గౌడ్ఈ చారిత్రక వేడుక సందర్భంగా ఢిల్లీలోని తెలంగాణ భవన్‌లో పండుగ వాతావరణం నెలకొంది. సమ్మి గుడ్ ఫౌండేషన్ అధినేత, జిల్లా కాంగ్రెస్ అగ్ర నాయకుడు లిచిలువేరు సమ్మయ్య గౌడ్లి తన అభిమాన నాయకుడిని కలిసి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. నరేందర్ రెడ్డిని శాలువాతో ఘనంగా సత్కరించి, పుష్పగుచ్ఛం అందజేస్తూ తన గౌరవాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా సమ్మయ్య గౌడ్ మాట్లాడుతూ భావోద్వేగంతో కూడిన అద్భుతమైన ప్రసంగం చేశారు వేం నరేందర్ రెడ్డి కేవలం ఒక పేరు కాదు, అది ఒక నమ్మకం. కేసముద్రం అభివృద్ధికి నిరంతరం పరితపించే ఆయన వ్యక్తిత్వం, పట్టుదలే నేడు ఆయనను దేశ అత్యున్నత సభలో అడుగుపెట్టేలా చేశాయి. మహబూబాబాద్ గడ్డ రుణం తీర్చుకునేందుకు ఆయనకు దక్కిన సమున్నత గౌరవం ఇది. జాతీయ స్థాయిలో మన ప్రాంత సమస్యలను వినిపించే ఒక ధీర గొంతుక రాజ్యసభలో ప్రతిధ్వనించబోతుండటం మనందరికీ గర్వకారణం,” అని సమ్మయ్య గౌడ్ కొనియాడారు.తమ ప్రియతమ నాయకుడి ప్రమాణ స్వీకార మహోత్సవాన్ని కళ్లారా చూసేందుకు మహబూబాబాద్, కేసముద్రం మరియు నియోజకవర్గంలోని వివిధ మండలాల నుంచి కాంగ్రెస్ సైన్యం పోటెత్తింది. వేలాదిగా తరలివచ్చిన నాయకులు, కార్యకర్తలతో ఢిల్లీ వీధులు కిక్కిరిసిపోయాయి. ‘మన నరేందర్ రెడ్డి.. మన గర్వం’ అంటూ చేసిన నినాదాలు ఢిల్లీ కోటను తాకాయి. తమ నేత జాతీయ రాజకీయాల్లో కీలక పాత్ర పోషించబోతుండటంతో అభిమానుల ఆనందానికి అవధులు లేకుండా పోయాయి.అట్టడుగు స్థాయి నుంచి అగ్రస్థాయి వరకు నరేందర్ రెడ్డి సాగించిన ఈ రాజకీయ ప్రయాణం ఒక అద్భుత కావ్యం. ఈ రోజు ఆయన రాజ్యసభ సభ్యుడిగా అడుగుపెట్టడం తెలంగాణ రాజకీయ చరిత్రలో, ముఖ్యంగా మహబూబాబాద్ గడ్డపై ఒక సువర్ణ అధ్యాయంగా నిలిచిపోనుంది.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గుగులోత్ దస్రు నాయక్,అల్లం నాగేశ్వర్ రావు, కూరెల్లి సతీష్,బానోత్ వెంకన్న నాయక్,నీలం దుర్గేష్,రావుల మురళీ,బండారు వెంకన్న, బండారు దయాకర్, అంబటి మహేందర్ రెడ్డి,పోలేపాక నాగరాజు, బండారు కృష్ణ,సతీష్, గుంజపొడుగు రాజశేఖర్, నవీన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




# సమన్వయంతోనే అభివృద్ధి సాధ్యం

### -మండల ప్రత్యేక అధికారి జినుగు మరియన్న



**నెల్లికుదురు ఏప్రిల్ 16,(ప్రజాజ్యోతి):** అధికారులు, ప్రజాప్రతినిధుల సమన్వయంతో నే గ్రామ, మండల అభివృ ద్ధి సాధ్యమౌతుందని మండల ప్రత్యేక అధికారి జినుగు మరియన్న అభిప్రాయం వ్యక్తంచేశారు. ప్రజా ప్రతినిధులు, మండల, గ్రామస్థాయి అధికారుల తో గురు వారం మండల కేంద్రంలోని అమూల్య గార్డెన్ లో తహసిల్దార్ చందా నరేష్, ఎంపీడీవో సింగారపు కుమార్ సంయుక్తంగా సమావేశం "ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక" 99 రోజుల ప్రణాళిక సర్పంచులు ఉపసర్పంచుల తో నిర్వహించగా ఈ సందర్భంగా మరియన్న ముఖ్యఅతిదిగాపాల్గొని మాట్లాడుతూ. "రైసింగ్ తెలంగాణ"లో భాగంగా రాష్ట్రాన్ని మన ప్రభుత్వం దేశంలోనే అభివృద్ధిలో అగ్రగామిగా నిలపాలనే లక్ష్యంతో పని చేస్తుం దని తదను గుణంగా ప్రజా ప్రతినిధులు అధికారులు సమన్వయంతో పని చేస్తేనే అది సాధ్యపడుతుందన్నారు.పల్లెటూర్లు పట్టణా లకు పట్టుకొమ్మలు అన్న చందంగా సర్పంచులు గ్రామాల్లో నెలకొన్న సమస్యలను గుర్తించి ప్రగతి సాధించే విధంగా ప్రణాళికలు రూపొందించుకోవాలన్నారు.దానికి సరైన వేదిక గా మండల సభలే కీలకమన్నారు.అనంతరం వివిధ శాఖలకు చెందిన అధికారులు తమ శాఖ ద్వారా ప్రజలకు అందిస్తున్న ప్రభుత్వ పథకాలను సేవలను ఒక్కొక్కరుగా వివరిం చారు. కొన్ని గ్రామాలపై సవతి తల్లి ప్రేమ చూపరాదు.బి, కే,పల్లి సర్పంచ్ చిర్ర యాకాంతం గౌడ్.. నైనాల సర్పంచ్ యాసం రమేష్..ప్రజా ప్రభుత్వంమని చెప్పుకుంటున్న ఈ ప్రభుత్వం లో భాగస్వా మ్యం అయిన పై స్థాయి ప్రజాప్ర తినిధులు, అధికారులు కొన్ని గ్రామాలపై సవతి తల్లి ప్రేమ చూపడం సరికాదని బ్రాహ్మణ కొత్తపల్లి సర్పంచ్ చిర్ర యాకాంతం గౌడ్, నైనాల సర్పంచ్ యాసం సంధ్యా రమేష్ ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల వరకే పార్టీలు ఒకసారి ఎన్నికల అయిన అనంతరం సర్పంచులు ప్రభు త్వంలో భాగమే కనుక ఆయా గ్రామాల ప్రజల బాగోగులను దృష్టిలో ఉంచుకొని ఏవైతే ప్రభుత్వ పథకాలు ఉన్నాయో అవన్నీ అన్ని గ్రామాల ప్రజలకు సమపాళ్లలో అందే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. నూత నంగా ఆహార భద్రత కార్డులు అందుకున్న లబ్ధిదారులు ప్రజాపా లనలో దరఖాస్తు చేసు కునే అవకాశం కల్పించి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్ర మంలో సర్పంచులు పులి వెంకన్న, ఎదల్లా పూలమ్మ, మాదరి ప్రశాంత్, చైతన్య, రాధ, బండి శ్రీనివాస్, కొండ జనా ర్ధన్ రెడ్డి,గొడుగు జ్యోతి, నరసింహ, బాలకృష్ణ, అశోక్, సుజాత, మమత, ఉష,అధికారులు పి ఆర్ డి ఈ. రాజశేఖర్, సిడిపిఓ కమలాదేవి, ఎంపీఈవో పద్మ, సూపర్డెంట్ నర్సింగ రావు, ఎంఈఓ రామదాస్,వైద్యాధికారి డాక్టర్ రమ్య, పశు వైద్యాధికారి డాక్టర్ అశోక్, ఏ ఎస్సై వెంకట్ రెడ్డి, ఏఈవోలు, పంచాయితీ కార్యదర్శులు వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొ న్నారు.



# విద్యార్థిని విద్యార్థులు హాసిని,నీ స్ఫూర్తి తీసుకొని చదవాలి

### హాసిని కి యువ దళపతి భూపాల్ టీం శాలువాతో సన్మానం



**కురవి, ఏప్రిల్, 16,(ప్రజాజ్యోతి):** ప్రముఖ పారిశ్రామిక వ్యాపారవేత్త యువ దళపతి శ్రీ నానావత్ భూపాల్ నాయక్ భవిష్యత్తు తరాలను నిర్మించేందుకు ప్రతిభ పురస్కారం రాష్ట్రస్థాయి పరీక్షా ఫలితాలలో రాణించిన హాసిని కి యువ దళపతి భూపాల్ టీం తన సొంత స్వగృహానికి వెళ్లి సన్మానించారు.మహబూబాబాద్ జిల్లా ఉమ్మడి కురవి సిరోల్ మండలం ఉప్పరగూడెం గ్రామానికి చెందిన అకోజూ శ్రీను,అనిత దంపతుల కూతురైన హాసిని ఖమ్మం ఎస్సార్ కాలేజీలో చదువుతూ ఇంటర్ ఫస్టియర్ లో రాష్ట్రంలో ఫస్ట్ ర్యాంక్ సాధించగా సెకండ్ ఇయర్ ఫలితాల్లో 991 మార్కులు సాధించి రాష్ట్రంలోనే తృతీయ స్థానం కనబరిచినందున ఉప్పరగూడెం గ్రామ పంచాయతీ కార్యాలయంలో బుధవారం సిరోల్ మండల కోఆర్డినేటర్ డీఎస్ రామ్మూర్తి నాయక్, అధ్యక్షతన గ్రామ సర్పంచ్ మలికంటి సురేష్ ఆధ్వర్యంలో యువ దళపతి భూపాల్ నాయక్ టీం పుష్పగుచ్చం అందించి,మిఠాయి తినిపించి,శాలువాతో ఘనంగా సన్మానించారు...ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..జిల్లాలో గ్రామాలలో చెందిన విద్యార్థిని విద్యార్థులు వివిధ పాఠశాలల్లో వివిధ కాలేజీల్లో చదువుకుంటున్న వారందరూ హాసిని,నీ స్ఫూర్తి తీసుకొని చదవాలని మహబూబాబాద్ జిల్లాకి మంచి పేరు ప్రతిష్ట తీసుకురావాలని సూచించారు అదేవిధంగా ప్రతి ఒక్కరికి ఘనంగా సన్మానం చేయడం జరుగుతుందని అన్నారు..

ఈ కార్యక్రమంలో యువ దళపతి టీం సభ్యులు,డోర్నకల్ నియోజకవర్గ ఇన్చార్జ్ విష్ణు నాయక్.మరిపెడ ఎడెల్లి వెంకన్న,డోర్నకల్ ఇంచార్జ్ శంకర్ నాయక్,నరసింహుల పేట గణేష్,చిన్నగూడూరు శంకర్ నాయక్,ఉప సర్పంచ్ పంచాయతీ సెక్రెటరీ వార్డ్ సభ్యులు, అంగన్వాడీ టీచర్లు,ఆశా వర్కర్లు, తదితరులు పాల్గొన్నారు.

# డ్రైవర్లే ప్రాణదాతలు- వాహనం నడిపేటప్పుడు నిర్లక్ష్యంగా వ్యవహరించకండి

### - ఐ.జి కె. రమేష్ నాయుడు

**మహబూబాబాద్ ఏప్రిల్ 16 ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధిః** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న



ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక -- 99 రోజుల కార్యక్రమం సందర్భంగా, ూతీతీఱజవ ూాశ్రీఱజవ--2026 లో భాగంగా మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని ఆర్తి గార్డెన్స్‌లో జిల్లా ఎస్పీ డా. శబరీష్, ఆధ్వర్యంలో జిల్లా పరిధిలోని ఆటో డ్రైవర్లు, బస్సు డ్రైవర్లు, లారీ డ్రైవర్లు మరియు ఇతర వాహన డ్రైవర్లకు సీపీఆర్ శిక్షణ మరియు కంటి వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది . ఈ కార్యక్రమంలో మొత్తం సుమారు 1000 మంది డ్రైవర్లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి రోడ్డు భద్రత ట రైల్వేస్ ఐజీ కె. రమేష్ నాయుడు, ఐపీఎస్ గారు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కార్యక్రమం ప్రారంభానికి ముందు ఎస్పీ డా. శబరీష్, ఐపీఎస్ గారు ఐజీ గారిని మర్యాదపూర్వకంగా స్వాగతం పలికారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర గీతంతో కార్యక్రమం ప్రారంభమైంది.కేసముద్రం సీఐ సత్యనారాయణ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్, ఐఏఎస్ మరియు ఎస్పీ డా. శబరీష్, ఐపీఎస్ గారి ఆధ్వర్యంలో గ్రామ స్థాయి నుండి ఎలా సమర్థవంతంగా అమలు చేస్తున్నారో ఫోటోల ద్వారా వివరించారు. అనంతరం జిల్లాలో జరిగిన రోడ్డు ప్రమాదాల వీడియోలను అన్ని వర్గాల డ్రైవర్లకు ప్రదర్శించి, ప్రాణాల విలువ మరియు ప్రమాదాలకు దారితీసే పొరపాట్లపై అవగాహన కల్పించారు.తొర్రూరు సీఐ గణేష్ మాట్లాడుతూ సురక్షిత డ్రైవింగ్ విధానాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలు, చేయకూడని తప్పుల గురించి వివరించగా, మోటార్ వాహన ఇన్స్పెక్టర్ సాయి చరణ్ గారు డ్రైవింగ్ లైసెన్స్ పొందే విధానం, వాహన పత్రాల నిర్వహణ, వంపుల్లో మరియు సూటి రహదారుల్లో పాటించాల్సిన వేగ పరిమితులు, వాహన నియంత్రణపై అన్ని వాహన డ్రైవర్లకు అవగాహన కల్పించారు.జిల్లా వైద్య ఆరోగ్య అధికారి (ఐవీసూ) డా. రవి రాథోడ్ మాట్లాడుతూ డ్రైవర్లు ఎల్లప్పుడూ అత్యవసర నంబర్లు కలిగి ఉండాలని సూచిస్తూ, ప్రమాదం జరిగిన వెంటనే తొలి గంటను "గోల్డెన్ అవర్"గా పేర్కొంటూ ఆ సమయంలో తీసుకోవాల్సిన చర్యలను వివరించారు.జిల్లా ఎస్పీ డా. శబరీష్, ఐపీఎస్ మాట్లాడుతూ ఆటో డ్రైవర్లు, బస్సు డ్రైవర్లు, లారీ డ్రైవర్లు మరియు ఇతర వాహన డ్రైవర్లు కేవలం ప్రయాణికులను గమ్యస్థానానికి చేర్చేవారే కాకుండా ప్రమాదాల సమయంలో ముందుగా స్పందించే ప్రాణదాతలని తెలిపారు. ప్రతి డ్రైవర్‌కు సీపీఆర్‌పై అవగాహన తప్పనిసరిగా ఉండాలని, తెలియనివారు నేర్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యం అన్ని వాహన డ్రైవర్లకు కంటి పరీక్షలు నిర్వహించడం, అవసరమైన వారికి కళ్లద్దాలు అందించడం, అలాగే సీపీఆర్ శిక్షణ ఇవ్వడం అని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.అనంతరం ఐజీ కె. రమేష్ నాయుడు, ఐపీఎస్ గారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం రోడ్డు ప్రమాదాల విషయంలో దేశంలో 8వ స్థానంలో ఉందని తెలిపారు. రోజుకు సుమారు 70 మంది ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోతున్నారని పేర్కొంటూ, దాని ప్రభావాన్ని నెలవారీ, వార్షిక స్థాయిలో వివరించారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించడం ద్వారా ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని అన్నారు. వేగ నియంత్రణ, మద్యం సేవించి వాహనం నడపకూడదని, హెల్మెట్ మరియు సీట్‌బెల్ట్ వినియోగం తప్పనిసరిగా చేయాలని సూచించారు.అలాగే డ్రైవింగ్ సమయంలో మొబైల్ ఫోన్ వినియోగం పూర్తిగా నివారించాలని, అలసటగా ఉన్నప్పుడు వాహనం నడపకూడదని హెచ్చరించారు. రోడ్డు భద్రత అనేది కేవలం పోలీసుల బాధ్యత మాత్రమే కాకుండా ప్రతి పౌరుడి సామాజిక బాధ్యత అని పేర్కొన్నారు. చిన్న నిర్లక్ష్యం పెద్ద ప్రమాదాలకు దారితీస్తుందని, ప్రతి వాహన డ్రైవర్ బాధ్యతాయుతంగా వ్యవహరిస్తేనే ప్రాణ నష్టం తగ్గుతుందని అన్నారు. తన అనుభవాలను పంచుకుంటూ అన్ని వర్గాల డ్రైవర్లు ఇతరులకు ఆదర్శంగా నిలవాలని సూచించారు.అనంతరం ఐజీ రమేష్ నాయుడు, జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్, జిల్లా ఎస్పీ డా. శబరీష్, ల చేతుల మీదుగా అర్హులైన డ్రైవర్లకు కళ్లద్దాలు పంపిణీ చేశారు అలాగే ఏర్పాటు చేసిన కంటి పరీక్ష శిబిరాన్ని ముఖ్య అతిథులు పరిశీలించి, వైద్య సిబ్బందితో మాట్లాడి అందిస్తున్న సేవలపై సంతృప్తి వ్యక్తం చేశారు.

# జిల్లా ఇంచార్జి గా ఎన్నికైన డాక్టర్ వీరన్న నాయక్ శాలువతో సన్మానం



కురవి, ఏప్రిల్ 16,(ప్రజాజ్యోతి): గురువారం జిల్లా యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో టీపిసిసి డాక్టర్ సేల్ స్టేట్ జనరల్ సెక్రటరీ గా ఉమ్మడి కురవి సీరోలు మండలం చెందిన మహబూబాబాద్ జిల్లా ఇంచార్జి గా ఎన్నికైన డాక్టర్ వీరన్న నాయక్ హృదయపూర్వక హార్దిక శుభాకాంక్షలు తెలియజేసిన,జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అజ్మీర సురేష్ నాయక్,యూత్ కాంగ్రెస్ నాయకులు సురేష్ మాట్లాడుతూ..ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరోగ్య పథకాలను ప్రజల్లోకి సమర్థవంతంగా తీసుకెళ్తారని పార్టీ నాయకత్వానికి నిబద్ధతతో పని చేస్తానని,పేద ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందేలా పార్టీ తరఫున కృషి చేస్తానని చెప్పారు.ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నాయకులు జిల్లా ప్రధాన కార్యదర్శి ఉబ్బపెల్లి శ్రవణ్.జిల్లా కార్యదర్శి నునవత్ రాజేష్,గండు కార్తీక్ గౌడ్,బానోత్ సాయి కుమార్,సురేష్ నాయక్,తదితరులు పాల్గొన్నారు.

# మరిపెడలో ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక మండల సభ

## - గ్రామ సమస్యలపై అధికారులకు కలెక్టర్ కీలక ఆదేశాలు




మరిపెడ,ఏప్రిల్ 16(ప్రజాజ్యోతి): మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండల కేంద్రంలోని ఆడిటోరియంలో ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా మండల సభను గురువారం ఘనంగా నిర్వహించారు. మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి వేణుగోపాల అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ స్నేహ శబరీష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా మండలంలోని కౌన్సిలర్లు, గ్రామపంచాయతీ సర్పంచులు తమ పరిధిలో ఉన్న సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లారు.12వ వార్డు కౌన్సిలర్ గౌతంరెడ్డి సీసీ రోడ్లు, అంతర్గత అభివృద్ధి పనులు చేపట్టాలని కోరగా, వీరారం 7వ వార్డులో బోర్ రిపేర్ చేయాలని విజ్ఞప్తి చేశారు.బాల్య తండ సర్పంచ్ కెనాల్ పనులు పూర్తి చేయడంతో పాటు నూతన గ్రామపంచాయతీ భవనం మంజూరు చేయాలని కోరారు.సభలో మాట్లాడిన కలెక్టర్ స్నేహ శబరీష్ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రగతి ప్రణాళికలో భాగంగా 10 థీమ్‌లపై కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు.ప్రస్తుత వారం రోడ్డు భద్రతపై ప్రత్యేక దృష్టి సారించి హెల్మెట్,సీట్‌బెల్ట్ వినియోగంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని చెప్పారు.ట్రాఫిక్ నియమాలను ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించాలని సూచించారు.మరిపెడ ప్రాంతంలో ప్రమాదాలు అధికంగా జరుగుతున్న నేపథ్యంలో ప్రత్యేకంగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు.యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండేలా ప్రజాప్రతినిధులు పర్యవేక్షించాలని, ఎలాంటి సంఘటనలు జరిగినా వెంటనే అధికారులకు తెలియజేయాలని సూచించారు.ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపులో ఎవరైనా అక్రమంగా డబ్బులు వసూలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇరిగేషన్,త్రాగునీరు,పారిశుద్ధ్యం, ఆరోగ్యం, విద్య వంటి అంశాలపై ప్రత్యేక సమావేశాలు నిర్వహించి ప్రజల్లో అవగాహన కల్పిస్తామని తెలిపారు.వ్యవసాయ రంగంలో రైతులు వరి పంటలకు పరిమితం కాకుండా వాణిజ్య పంటల వైపు మొగ్గు చూపాలని సూచించారు.అధికంగా యూరియా వినియోగం ఆరోగ్యానికి హానికరమని పేర్కొంటూ,సేంద్రియ ఎరువులు,నానో యూరియా వంటి ప్రత్యామ్నాయాలను ఉపయోగించాలని రైతులకు పిలుపునిచ్చారు.సభలో మున్సిపల్ చైర్‌పర్సన్ విసారపు ప్రగతి,వైస్ చైర్‌పర్సన్ కాలం సునీతలు మాట్లాడారు.సమావేశంలో మండల ప్రత్యేక అధికారి డాక్టర్ కిరణ్ కుమార్, మున్సిపల్ కమిషనర్ విజయనంద్, తహసీల్దార్ కృష్ణవేణి,వ్యవసాయ శాఖ ఏవో వీరాసింగ్,వైద్యాధికారి డాక్టర్ రవి, ఎంఈఓ అనిత,సీడీపీఓ ఎల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

# నల్లి రోగంతో తీవ్ర నష్టపోతున్న మామిడి కౌలు రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

## సిపిఎం పార్టీ,మామిడి తోట కవులుదారుల సంఘం ఆధ్వర్యంలో స్థానిక తహసీల్దార్ కి వినతిపత్రం అందజేత

### వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు గంధసిరి శ్రీనివాస్



కురవి,ఏప్రిల్,16,(ప్రజా జ్యోతి): కురవి మండలంలోని వివిధ గ్రామాలలో మామిడి తోట రైతులు నల్లి రోగంతో చేతికొచ్చిన పంటను నష్టపోతున్నందుకు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు ప్రభుత్వ ఆదుకోవాలని,కురవి మండల కేంద్రంలోని వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో స్థానిక తహసీల్దార్ కి వినతిపత్రం అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా గంధసిరి శ్రీనివాస్ మాట్లాడుతూ...దేశానికి వెన్నుముక అయినటువంటి రైతన్న నష్టం వచ్చిన,లాభం వచ్చిన ఎండకు ఎండుతూ,వానకు తడుస్తూ,చలికి వణుకుతూ వ్యవసాయ రంగాన్ని ప్రపంచ దేశాలతో పోటీపడిస్తున్నాడు.,కానీ రాష్ట్రంలో,దేశంలో రైతుల పరిస్థితి రోజురోజుకు దిగజారుతుంది అధికారంలోకి వచ్చే ముందు రాజకీయ నాయకులు అనేక వాగ్దానాలు చేసి వచ్చిన తర్వాత రైతులని మోసం చేయడం వారసత్వంగా మార్చుకుంటున్నారు అని ప్రభుత్వం పై మండిపడ్డారు.ఇప్పటికైనా కొరివి మండలం వ్యాప్తంగా అన్ని గ్రామాలలో మామిడి తోటలను అగ్రికల్చర్ అధికారులు ఏవో, ఏఈఓ లు పరిశీలించి సర్వే చేసి నల్లితో నష్టపోయిన మామిడి తోట కవులు రైతులు అందరికీ 1,20,000 వేల రూపాలు నష్టపరిహారం చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు కట్ల కృష్ణయ్య బత్తిని వీరభద్రం,జ్యోతిబసు, రాంచంద్రు,మామిడి తోట కౌలుదారుల సంఘం మండల నాయకుల కందుల మల్లయ్య,బయ్య యాకన్న,వేణు,జక్కుల చెంద్రావు,కొండ లింగన్న,కొండ నాగన్న,కొండ ఉపేందర్,కిరణ్ కుమార్,చంటి తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగ వ్యతిరేక మోడీ ప్రభుత్వ డీలిమిటేషన్




తొర్రూరు , ఏప్రిల్ 16 ( ప్రజా జ్యోతి ): కేంద్రంలోని మోడీ సర్కార్ తీసుకొస్తున్న పార్లమెంట్ నియోజకవర్గాల పునర్విభజన రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమని సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ ఉమ్మడి వరంగల్ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి రవి అన్నారు. గురువారం తొర్రూరులో జరిగిన డివిజన్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. మోడీ ప్రభుత్వం ప్రతిపాదించిన డీలిమిటేషన్ వల్ల దక్షిణాది రాష్ట్రాలలో వివక్షతతో చూసే విధశీమంగా ఉందని అన్నారు. ఫెడరల్ స్ఫూర్తి కి పూర్తిగా విఘాతం కలుగుతుందని గుత్తాధిపత్యం ఏర్పడి సహజ నాయ సూత్రాలను తుంగలో తొక్కిక్కుతుందని అన్నారు. 2011 జనాభా లెక్కల ప్రకారం భారత భారత రాజ్యాంగంలో 131 వ అధికరణను సవరించి ఎంపిక చేయనున్నారని ఇది దక్షిణాది రాష్ట్రాలకు తీరని ద్రోహం చేస్తుందన్నారు. జనాభా నియంత్రణలో ఉత్తరాది రాష్ట్రాల కంటే చైతన్యవంతంగా దక్షిణాది రాష్ట్రాలు అమలు చేసిన కారణంగా జనాభా లెక్కల్లో చాలా వ్యత్యాసాలు ఉన్నాయని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించిన ముసాయిదా ప్రకారం ఉత్తరాది రాష్ట్రాలలో 38.1 శాతం నుండి 48.1 శాతవరకు పెరగగా దక్షిణాది రాష్ట్రాలలో 24.3 నుండి 20.7కు తగ్గుతుందని అన్నారు. 50 శాతం పార్లమెంట్ స్థానాల పెంపు గంపగుత్తగా అనేది కేంద్ర ప్రభుత్వ ఫాసిస్టు ఆలోచనలోని భాగమని ఆయన అన్నారు. ఉత్తర దక్షిణాది రాష్ట్రాలకు నిధులు కేటాయించే విషయంలో ఇప్పటికే వివక్షత కొనసాగుతుందని చర్చ నేపథ్యంలో పార్లమెంట్లు సీట్ల కేటాయింపులో అదే వ్యత్యాసం కొనసాగుతుందన్నారు. అదే ఆలోచన బలపడితే దక్షిణాది రాష్ట్రాల ప్రజలు పెద్ద ఎత్తున వీధుల్లో కొచ్చే ప్రమాదం ఉందనే విషయాన్ని కేంద్ర ప్రభుత్వం దృష్టిలో ఉంచుకోవాలని అన్నారు. పార్లమెంటులో మెజారిటీ ఉందనే పేరుతో ఉత్తర దక్షిణ రాష్ట్రాల మధ్య సమతుల్యతను దెబ్బతీస్తే కేంద్ర ప్రభుత్వంపై తిరుగుబాటు తప్పదని ఆయన అన్నారు. వన్ నేషన్ వన్ ఎలక్షన్ పేరుతో గతంలో మోడీ సర్కార్ తీసుకొచ్చిన సవరణ హిట్లర్ నూతన చట్టం లాంటిదేనని ఆయన గుర్తు చేశారు. దీనిపై ప్రజలు ప్రజాస్వామిక వాదులు ఐక్యమై ఉద్యమించాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ తొర్రూరు డివిజన్ కార్యదర్శి ముంజంపల్లి వీరన్న, డివిజన్ నాయకులు ఊడుగుల రాములు, బూర్గుల మోష ,చింతా నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# మరిపెడలో ఘనంగా ముగిసిన మాకుల జాతర

## - హుండీలో రూ.2,57,587 ఆదాయం

మరిపెడ,ఏప్రిల్16(ప్రజాజ్యోతి): మహబూబాబాద్ జిల్లా మరిపెడ పట్టణ కేంద్రంలో మాకుల జాతర ఘనంగా



ముగిసింది.జాతర సందర్భంగా వేలాది మంది భక్తులు హాజరై స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది.జాతర ముగిసిన అనంతరం గురువారం ఆలయంలో హుండీ లెక్కింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. అధికారులు,ఆలయ కమిటీ సభ్యుల సమక్షంలో జరిగిన ఈ లెక్కింపులో మొత్తం రూ.2,57,587 నగదు వచ్చినట్లు తెలిపారు.భక్తులు భక్తిశ్రద్ధలతో సమర్పించిన కానుకలే ఈ ఆదాయానికి కారణమని అధికారులు పేర్కొన్నారు.జాతర నిర్వహణలో పాల్గొన్న అధికారులు, సిబ్బంది, స్వచ్ఛంద సేవకులను ఆలయ కమిటీ అభినందించింది. మొత్తం కార్యక్రమం ప్రశాంతంగావిజయవంతంగా పూర్తయినట్లు తెలిపారు.

# మహిళా బిల్లు దేశ చరిత్రలో ఒక కీలక ఘట్టం

### భాజపా ధార్మిక సెల్ రాష్ట్ర కన్వీనర్ అన్నావజ్ఝుల సూర్యప్రకాష్

**నర్సింహులపేట,ఏప్రిల్1(ప్రజాజ్యోతి):** మహిళా బిల్లు దేశ చరిత్రలో చారిత్రాత్మక ఘట్టమని,దీనికంటే గొప్ప వేడుక మరొకటి ఉండదని భాజపా ధార్మిక సెల్ రాష్ట్ర కన్వీనర్ అన్నావజ్ఝుల సూర్య ప్రకాష్ పేర్కొన్నారు.కేంద్రంలో బిజెపి ప్రభుత్వం మహిళలకు 33 శాతం రిజర్వేషన్లను కల్పించాలని కోరుతూ.. పార్లమెంటులో నారీ శక్తి వందన్ అధినియం మహిళా బిల్లు ప్రవేశపెడుతుండడంతో దేశవ్యాప్తంగా అన్ని రాజకీయ పార్టీలు మద్దతు తెలుపుతున్నాయని హర్షం వ్యక్తం చేశారు.మహిళలకు 33 శాతం రిజర్వేషన్లతో 2029 ఎన్నికలు జరగనున్నాయని,దేశ ప్రజాస్వామ్యాన్ని మారుస్తున్న కీలక



నిర్ణయమన్నారు.గురువారం ఆయన ప్రజాజ్యోతితో మాట్లాడుతూ.. మహిళా బిల్లుతో కేవలం మహిళలకే కాకుండా ఎస్సీ,ఎస్టీ వర్గాలకు కూడా ప్రాధాన్యం పెరుగుతుందని తెలిపారు.మహిళలకు సామాజిక న్యాయం కోసం కేంద్రం అనేక పథకాలు తెచ్చిందని మహిళలకు శౌచాలయాలు,ఉజ్వల యోజన అమలు చేశారన్నారు.ప్రజలందరికీ సామాజిక ఆర్థిక న్యాయం జరుగుతుందని మహిళల సంఖ్య రాజకీయాల్లో పెరిగితే అవినీతి తగ్గుముఖం పడుతుందని అభిప్రాయపడ్డారు.తెలంగాణలో ఎంపీ స్థానాలు 17

# ఘనంగా మండల ప్రధాన కార్యదర్శి పుట్టినరోజు వేడుకలు

**కురవి, ఏప్రిల్, 16,(ప్రజాజ్యోతి):** చిరునవ్వుతో అందరిని ఆప్యాయతగా పలకరింపు మండలంలోని ఏ సమస్య ఉన్న పరిష్కరించే విధంగా మార్గదర్శకుడుగా తనే అవుతాడు.నిరుపేద కుటుంబాలలో ఎలాంటి సమస్యను ఉన్న తన సమస్యగా ముందుండి పోరాడుతాడు.రాజకీయరంగంలో మెట్టు మెట్టుగా తనకంటూ గుర్తింపు స్థానం తెచ్చుకున్న అందరి తలలో నాలుకలాగా మంచికి ప్రతిరూపం చల్లటి మనసున్నోడు నిండు నూరేళ్లు వర్ధిల్లాలని మండలం ప్రజలు దీవెనలు అందుకుంటున్న కాంగ్రెస్ పార్టీ కురవి మండల ప్రధానకార్యదర్శి అవిరె మోహన్ రావు పుట్టినరోజు వేడుకలను కురవి మండలకేంద్రంలో ఘనంగా నిర్వహించారు.ఈ..వేడుకలలో కురవి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంబటి వీరభద్రం గౌడ్,కురవి దేవాలయ చైర్మన్ కొర్ను రవీందర్ రెడ్డి,టియుడబ్ల్యూజే (ఐజేయు) మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు సిహెచ్ శ్రీనివాస్,ఆలయ ధర్మకర్త బాలగాని శ్రీనివాస్ గౌడ్,కురవి మాజీసర్పంచ్ బానోత్



తుకారాం నాయక్,వార్డ్ సభ్యులు దైద భద్రయ్య,అవిరె దామోదర్,మోదుగులగూడెం కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ వీరన్న,కె. వీరన్న శాలువలతో సన్మానించినారు.పలుగ్రామాల సర్పంచ్ లు,హరి లాల్,బానోత్ రమేష్,వెంకన్న లు కాంగ్రెస్ పార్టీకి చెందిన ప్రజాప్రతినిధులు,పార్టీ నాయకులు పాల్గొని జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# మాటేడు గ్రామాన్ని సందర్శించిన రిటైర్డ్ ఇండియన్ రెవెన్యూ సర్వీస్ అధికారి




**తొర్రూరు, ఏప్రిల్ 16 ( ప్రజా జ్యోతి ):** మాటేడు గ్రామానికి చెందిన కల్వకొలను బాలకిషన్ రాజు ఇండియన్ రెవెన్యూ సర్వీసు లో జీఎస్టీ కమీషనర్గా 33 సంవత్సరాల పాటు విశిష్ట సేవలందించి, పదవీ విరమణ అనంతరం తన స్వగ్రామమైన మాటేడును సందర్శించారు.ఈ సందర్భంగా ఆయన తాను చదువుకున్న పాఠశాల, గ్రామ దేవాలయం, గవర్నమెంట్ సబ్ సెంటర్‌ను సందర్శించారు. పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు ప్రభాకర్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని చిన్నారులతో మమేకమయ్యారు.తన చిన్ననాటి అనుభవాలను గుర్తు చేసుకుంటూ,ఏడవ తరగతి వరకు గ్రామంలో చదివి, 8వ తరగతి నుండి తొర్రూరు పాఠశాలకు నడుచుకుంటూ వెళ్లి చదివాను. కష్టపడి చదివి యూపీఎస్సీలో మంచి ర్యాంక్ సాధించి ఇండియన్ రెవెన్యూ సర్వీస్ లో చేరాన ని తెలిపారు.ఈ విజయానికి తన తల్లిదండ్రులు, గురువులే కారణమని కృతజ్ఞతతో గుర్తు చేసుకున్నారు.ఆ రోజుల్లో స్కూల్ బ్యాగులు కూడా లేని పరిస్థితులను గుర్తుచేసుకుంటూ, సుమారు లక్షరూపాయల విలువైన పాఠశాల బ్యాగులను విద్యార్థులందరికీ అందజేశారు.విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి చేరాలని, అప్పుడు మాత్రమే తల్లిదండ్రులకు, గురువులకు, గ్రామానికి నిజమైన రుణం తీర్చుకున్నవారమవుతామని అన్నారు.తదుపరి ప్రైమరీ పాఠశాలను సందర్శించి విద్యార్థులతో మాట్లాడి, వారికి లంచ్ బాక్సులు అందజేశారు. పాఠశాల అవసరాల కోసం ఎల్లప్పుడూ ముందుంటానని హామీ ఇచ్చారు.గ్రామంలోని గవర్నమెంట్ సబ్ సెంటర్‌ను సందర్శించి, అవసరమైన వైద్య పరికరాలను అందిస్తానని తెలిపారు.గ్రామ ప్రజలను కలుసుకుంటూ తన చిన్ననాటి జ్ఞాపకాలను స్మరించుకున్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఎన్ సునీల్ కుమార్, జిల్లా సి డబ్ల్యూ సి చైర్‌పర్సన్ డాక్టర్ నాగవాణి, మాజీ సర్పంచ్ పినాకపాణి, రిటైర్డ్ హెడ్మాస్టర్లు నరసింహారెడ్డి, భాస్కరాచారి, జనార్ధన్ రాజు, లేగల వెంకటరెడ్డి, ప్రైమరీ స్కూల్ ప్రధానోపాధ్యాయులు ఉప్పలయ్య, రిటైర్డ్ టీచర్ రాజగోపాలచారి, సూర హరికృష్ణ, బుర్ర సురేష్, ఉపాధ్యాయులు, గ్రామ ప్రముఖులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించాలి.ఎస్సై గడ్డం ఉమా




**డోర్నకల్, ఏప్రిల్ 16 ప్రజా జ్యోతి:-** రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యతని ఎస్ఐ గడ్డం ఉమా అన్నారు. గురువారం డోర్నకల్ మండలం గొల్లచర్ల గ్రామం లోని విజయ గార్డెన్ లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 99 రోజుల ప్రణాళికలో భాగంగా పై అధికారుల ఎస్పీ డాక్టర్ పి శబరిష్, సిఐ చంద్రమౌళి ఉత్తర్వుల మేరకు డోర్నకల్ సబ్ ఇన్స్పెక్టర్ గడ్డం ఉమా, ఏఎస్ఐ ఎండి జమీల్ మరియు సిబ్బంది “అరైవ్ అలైవ్” కార్యక్రమంలో భాగంగా, మండల పరిధి అధికారులైన తాసిల్దార్ రాఘవరెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి మండల ప్రత్యేక అధికారి సరిత, ఎంపీడీవో శ్రీనివాసరావు, ఏపీఎం కొండ పాపయ్య, విద్యుత్ శాఖ ఏఈ మోతే కిరణ్,ఏపీవో పార్థసారథి,ఏవో కర్నూరపు అనిల్ కుమార్, సిడిపిఓ లక్ష్మి, మండల విద్యాధికారి డాక్టర్ సాద్విజ, మరియు సంబంధిత అన్ని విభాగాల అధికారులతో కలిసి అవగాహన కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎస్సై ఉమా మాట్లాడుతూ.. కార్యక్రమంలో రోడ్డు భద్రతా చర్యలు, ట్రాఫిక్ నియమాలు మరియు నిబంధనలపై సమగ్ర అవగాహన కల్పించబడింది. నిర్లక్ష్యంగా వాహనం నడపడం వల్ల జరిగే ప్రమాదాల తీవ్రతను తెలియజేసి ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించాల్సిన అవసరాన్ని వివరించనైనది. రోడ్డు భద్రతా నియమాలను కచ్చితంగా పాటిస్తూ, వాటిని ప్రోత్సహించేందుకు ప్రతిజ్ఞ చేయించనైనది.ఈ కార్యక్రమానికి వివిధ గ్రామల సర్పంచులు, ఆశా వర్కర్లు మరియు ఆరోగ్య శాఖ సిబ్బంది లు, పంచాయతీ కార్యదర్శిలు, అంగన్వాడీ టీచర్లు, ఏఈఓ లు, జిపిఓ లు,ప్రజా ప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మృతి

**మరిపెడ,ఏప్రిల్16(ప్రజాజ్యోతి):** మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో సీనియర్ కాంగ్రెస్ నాయకుడు మృతి చెందడం విషాదాన్ని కలిగించింది.ఈ ఘటన బుధవారం రాత్రి జాతీయ రహదారి-365పై గిరిపురం క్రాస్ రోడ్ వద్ద చోటుచేసుకుంది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, మరిపెడ మున్సిపాలిటీకి చెందిన బోర గంగయ్య (56)బుధవారం సూర్యాపేట జిల్లా మాచినపల్లి గ్రామంలో బంధువు దినాల కార్యక్రమానికి హాజరై తిరిగి స్వగ్రామానికి బయలుదేరారు.



ఈ క్రమంలో మరిపెడ మున్సిపాలిటీ పరిధిలోని దేశ తండా సమీపంలో అతివేగంగా వచ్చిన కారు ఆయన ప్రయాణిస్తున్న ద్విచక్రవాహనాన్ని ఢీకొట్టింది.ఈ ప్రమాదంలో గంగయ్య తీవ్రంగా గాయపడి ఘటనాస్థలంలోనే మృతిచెందారు.ప్రమాదానికి కారణమైన ఇప్పల తండా నివాసి ప్రస్తుతం గూడూరు మండలం,బ్రాహ్మణపల్లి చెందిన కారు డ్రైవర్ బానోత్ రాజ్‌కుమార్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# నిరుపయోగంగా ఉన్న మోడల్ మార్కెట్‌ను వెంటనే వినియోగంలోకి తేవాలి

**- నల్లు సుధాకర్ రెడ్డి సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి**



**మరిపెడ, ఏప్రిల్ 16 (ప్రజా ప్రతినిధి):** మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలో ఉన్న నిరుపయోగ మోడల్ మార్కెట్‌ను వెంటనేవినియోగంలోకితీసుకురావాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్ రెడ్డి డిమాండ్ చేశారు. వీధుల్లో వ్యాపారం చేస్తున్న చిరు కూరగాయల వ్యాపారులను మోడల్ మార్కెట్‌లోకి తరలించాలని ఆయన సూచించారు. ఈ సందర్భంగా సిపిఐ బృందం మోడల్ మార్కెట్‌ను సందర్శించింది. అనంతరం సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ..కోట్ల రూపాయల వ్యయంతో 2022లో నిర్మించిన ఈ మోడల్ మార్కెట్‌ను వ్యాపారులు కొద్ది రోజులు మాత్రమే ఉపయోగించి తిరిగి వీధుల్లోకి వెళ్లడం వల్ల వాహనదారులు,దుకాణదారులు, సాధారణ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. నూతన పాలక మండలి దీనిపై ప్రత్యేక దృష్టి సారించి, మోడల్ మార్కెట్‌ను పూర్తిస్థాయిలో వినియోగంలోకి తీసుకురావాలని,కూరగాయలతో పాటు చేపల వ్యాపారులకు కూడా అదే మార్కెట్‌లో తగిన స్థలం కేటాయించాలని కోరారు. అలాగే సంత నుంచి బయటకు వెళ్లేందుకు వెనుక వైపు ఉన్న దారిని తిరిగి ప్రారంభించాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి మారగాని బాలకృష్ణ,జిల్లా కౌన్సిల్ సభ్యులు అబ్దుల్ రషీద్,తురక రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర సదస్సుకు భారీగా హాజరుకావాలి

**- అలువాల శ్రీనివాస్ పిలుపు**



**మరిపెడ,ఏప్రిల్16(ప్రజా జ్యోతి):** హైదరాబాద్‌లో ఈనెల 18వ తేదీన నిర్వహించనున్న తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర సదస్సును విజయవంతం చేయాలని మరిపెడ మండల అధ్యక్షులు అలువాల శ్రీనివాస్ పిలుపునిచ్చారు. తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ, హైదరాబాద్ తార్నాకలోని మర్రి చెన్నారెడ్డి భవన్‌లో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు చీమ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఈ సదస్సు జరగనుంది. ఈ సందర్భంగా అలువాల శ్రీనివాస్ మాట్లాడుతూ.. రాష్ట్ర నలుమూలల నుంచి ఉద్యమకారులు భారీ సంఖ్యలో హాజరై సదస్సును విజయవంతం చేయాలని కోరారు. గత శాసనసభ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ తమ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు తెలంగాణ ఉద్యమకారుల కార్పొరేషన్‌ను ఏర్పాటు చేసి, ఉద్యమకారుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ సదస్సు తెలంగాణ ఉద్యమ భావజాలాన్ని మరింత బలోపేతం చేసే వేదికగా నిలుస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు. తెలంగాణ రాష్ట్ర ఉద్యమ నాయకులు,పలువురు ప్రజా ప్రతినిధులు ముఖ్య అతిథులుగా హాజరుకానున్న నేపథ్యంలో, ఉద్యమకారుల హక్కుల సాధన కోసం ప్రభుత్వం తగిన చర్యలు తీసుకునే వరకు సమిష్టిగా పోరాటం కొనసాగించాల్సిన అవసరం ఉందని తెలిపారు. ప్రతి ఒక్కరూ తమ బాధ్యతగా భావించి ఈ సదస్సుకు హాజరై విజయవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# పల్లెలప్రగతికి ప్రణాళికలు రూపొందించుకోవాలి

**తొర్రూరు ఆర్డీవో గణేష్**



**తొర్రూరు, ఏప్రిల్ 16 ( ప్రజా జ్యోతి ):** పల్లెల ప్రగతికి ప్రణాళికలు రూపొందించుకోవాలని తొర్రూరు ఆర్డీవో గణేష్ తెలిపారు. మండలంలోని వెలికట్ట శివారు శ్రీనివాస గార్డెన్ లో ప్రజా పాలన-- ప్రగతి ప్రణాళికలో భాగంగా గురువారం మండల స్థాయి సమావేశం నిర్వహించారు. మండలంలోని ఆయా గ్రామాల సర్పంచులు, ఆయా శాఖల అధికారులు హాజరైన సమావేశంలో వ్యవసాయం, ఆరోగ్యం, సంక్షేమం, విద్యా రోడ్డు భద్రత, స్త్రీ, శిశు సంక్షేమం తదితర అంశాలపై చర్చించారు. ఎంపీడీవో కూస వెంకటేశ్వర్లు, మున్సిపల్ కమిషనర్ వక్కల శ్యాంసుందర్ నిర్వహణలో చేపట్టిన సమావేశంలో ఆర్డీఓ మాట్లాడారు. పేదలకు సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు వివరించడంతోపాటు భవిష్యత్తు ప్రణాళికలను సిద్ధం చేసుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం 99 రోజుల కార్యాచరణను చేపట్టిందన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను క్షేత్రస్థాయికి తీసుకు వెళ్లేందుకు అధికారులు కృషి చేయాలని కోరారు. వివిధ పథకాలకు అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేయాలని, పారదర్శకతకు పెద్ద పీటవేయాలన్నారు. ప్రజాప్రతినిధులు గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలన్నారు. సమస్యలు లేని గ్రామ పంచాయతీలను తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ప్రతిపక్ష అధికార పక్షానికి కొమ్ము కాయకుండా గ్రామాల అభివృద్ధికి అధికారులు సహకరించాలని మడిపల్లి సర్పంచ్ నలుగురి రామలింగం కోరారు. గ్రామాల సమగ్ర అభివృద్ధికి అందరి చేయూత అవసరమని సోమారం సర్పంచ్ కొమురవెల్లి లింగమూర్తి కోరారు. కాగా తొర్రూరు మున్సిపల్ కౌన్సిలర్లలో ముగ్గురు మాత్రమే ప్రతిష్టాత్మక సమావేశానికి హాజరు కావడం, మిగతా కౌన్సిలర్లు తమకేమీ సంబంధం అన్నట్లు డుమ్మా కొట్టడం పట్ల సమావేశంలో చర్చించుకున్నారు. బాధ్యతగల కౌన్సిలర్లు నిర్లక్ష్యంగా వ్యవహరించడం పట్ల విమర్శలు ఎదురయ్యాయి. ఈ సమావేశంలో మండల ప్రత్యేక అధికారి విజయ్ చందర్, తహసిల్దార్ శ్రీనివాస్, మున్సిపల్ వైస్ చైర్మన్ సోమ రజిని రాజశేఖర్, మిషన్ భగీరథ ఈఈ సురేందర్, మిషన్ భగీరథ డీఈ శ్రీనివాస్, ఎస్సై అంజమ్మ, ఎంఈఓ మహంకాళి బుచ్చయ్య, ఆయా గ్రామాల సర్పంచులు, అధికారులు పాల్గొన్నారు.

# అర్వణపల్లి గౌడ సంఘం సొసైటీ అధ్యక్షుడిగా గంధసిరి యాకన్నా ఏకగ్రీవ ఎన్నిక



**అర్వణపల్లి, ఏప్రిల్ 16(ప్రజాజ్యోతి):** అర్వణపల్లి గౌడ సంఘం సొసైటీ నూతన కార్యవర్గ ఎన్నిక గ్రామంలోని గౌడ సంఘం కమ్యూనిటీ హాల్‌లో గురువారం జరిగింది. ఈ ఎన్నికలో సొసైటీ అధ్యక్షునిగా గంధసిరి యాకన్న ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.- ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు గంధసిరి యాకన్నా మాట్లాడుతూ, "నాపై నమ్మకం ఉంచి ఏకగ్రీవంగా ఎన్నుకున్న గౌడ సంఘం సభ్యులందరికీ పేరుపేరునా ధన్యవాదాలు. సొసైటీ అభివృద్ధికి, కులస్తుల సంక్షేమానికి కట్టుబడి పని చేస్తాను. విద్య, ఉపాధి, ఆరోగ్యంతో పాటు సంఘం సభ్యులకు, గీత కార్మికులకు పింఛన్లు అందేలా కృషి చేస్తాను. అన్ని రంగాల్లో సంఘం సభ్యులకు అండగా నిలుస్తాను" అని హామీ ఇచ్చారు.- నూతన కార్యవర్గానికి కుల సంఘం పెద్దలు, సంఘం సభ్యులు శుభాకాంక్షలు తెలిపారు. సంఘం ఐకమత్యంగా ఉండటం వల్లే ఏకగ్రీవ ఎన్నిక సాధ్యమైందని సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గౌడ కుల పెద్ద మనిషి బుచ్చిరాములు, సారుకొల్ల గంధం సంతోష్, మాజీ అధ్యక్షులు గంధం వెంకన్న, ఉపాధ్యక్షులు గంధం శ్రీను, ప్రధాన కార్యదర్శి గంధం వేంకటాద్రి మెంబర్లు రంగయ్య, ఎల్లయ్య, ఐలయ్య, గంగాపురపు యాదగిరి, బుర్ర సుధాకర్, బబ్బూరు సతీష్, కందల శ్రీకాంత్, నలమాస రాములుతో పాటు గౌడ సంఘం పెద్దలు, యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మిగిలిన చివరి ప్రాణాన్ని నన్ను కాపాడుకోండి

**మండుటెండల్లో మీకు అమ్మలాగా నీడనిస్తా మండల కేంద్రంలో**

**కొత్తగూడ ఏప్రిల్ 17 ప్రజాజ్యోతి :** మండల కేంద్రం ముఖచిత్రం మారుతోంది. సెంటర్ లైటింగ్ వెలుగులు, వెడల్పైన రహదారులతో కొత్తగూడ ఇప్పుడు పట్టణ సొబగులను అద్దుకుంటోంది. ఈ ఆధునిక అభివృద్ధి పనుల మధ్య, మెయిన్ రోడ్డులో సగర్వంగా నిలిచి ఉన్న ఒకే ఒక్క భారీ వృక్షం ఇప్పుడు అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. అభివృద్ధి పథంలో రహదారి విస్తరణ కోసం కొన్ని చెట్లు కనుమరుగైనప్పటికీ, మిగిలి ఉన్న ఈ ఒక్క చెట్టు ఇప్పుడు మండల కేంద్రానికి ఒక పచ్చని దేవత లా కనిపిస్తోంది. అమ్మలా అక్కున చేర్చుకుంటున్న చల్లని నీడమండుతున్న వేసవి కాలంలో, భానుడి భగభగలకు అల్లాడిపోతున్న బాటసారులకు ఈ చెట్టు ఒక అమ్మలా ఆశ్రయాన్నిస్తోంది. అటుగా వెళ్లే ప్రయాణికులు, శ్రమజీవులు, చిరు వ్యాపారులు.. అలసిపోయి ఈ చెట్టు కిందకు చేరగానే, ఆ తల్లి తన చల్లని గాలితో వారిని అక్కున చేర్చుకుంటోంది. రహదారి పొడవునా వెలుగునిచ్చే విద్యుత్ దీపాలు అందాన్ని ఇస్తుంటే.. ప్రాణాన్నిచ్చే ఆక్సిజన్‌ను, సేదతీర్చే చల్లదనాన్ని ఇస్తూ ఈ చెట్టు మాతృమూర్తిలా మనల్ని కాపాడుతోంది. నేను మిగిలిన చివరి ప్రాణాన్ని నన్ను కాపాడండి. ఈ వృక్షం మౌనంగా ఒక గొప్ప సందేశాన్ని ఇస్తోంది. అభివృద్ధిలో భాగంగా నేను ఇక్కడ మిగిలిన చివరి ప్రాణాన్ని.. నన్ను కాపాడుకోండి.. నా చుట్టూ మరిన్ని మొక్కలను నాటి నాలాంటి అమ్మలను పెంచండి"లి అని బాటసారులకు గుర్తు చేస్తోంది. సెంటర్ లైటింగ్ వల్ల ఊరు రాత్రిపూట వెలుగుతుంటే, ఈ చెట్టు వల్ల పగలు చల్లని వెలుగును (నీడను) పొందుతున్నామని స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. అభివృద్ధికి, ప్రకృతికి మధ్య సమతుల్యత ఉండాలని ఈ వృక్షం మనకు నేర్పుతోంది. ఒక్క చెట్టు వందల మందికి ఆశ్రయాన్ని ఇస్తుందనే దానికి ఈ చెట్టే ప్రత్యక్ష నిదర్శనం. మండల కేంద్రంలో మరింత అందంగా, పచ్చగా ఉండాలంటే ప్రతి ఒక్కరూ ఒక మొక్క నాటి దానిని వృక్షంగా మార్చాలి అభివృద్ధి చెందిన కొత్తగూడ సెంటర్‌లో ఈ పెద్ద చెట్టు ఒక అమ్మలా నిలిచింది. ఈ అమ్మ లాంటి చెట్టును గౌరవిద్దాం.. మొక్కలు నాటి ప్రకృతిని కాపాడుకుందాం.



# తల్లిదండ్రుల జ్ఞాపకార్థం చలివేంద్రం ప్రారంభం

**చిలుకోడు గ్రామ ఉప సర్పంచ్ రామనబోయిన రాజు**

**డోర్నకల్ ఏప్రిల్ 16 ప్రజా జ్యోతి:-**
మండుతున్న వేసవి ఎండల్లో ప్రజలకు చల్లని ఉపశమనం కలిగించే సేవా కార్యక్రమం గురువారం గ్రామంలో ఆదర్శంగా నిలిచింది. గ్రామ ఉప సర్పంచ్ రామనబోయిన రాజు తన తల్లిదండ్రులు దివంగత రామనబోయిన వెంకన్న, ప్రమీల జ్ఞాపకార్థంగా చిలుకోడు గ్రామంలో బురుగుపాడు క్రాస్ రోడ్లో చలివేంద్రాన్ని ఏర్పాటు చేసి సామాజిక బాధ్యతను చాటుకున్నారు. ఖమ్మం -- మహబూబాబాద్ ప్రధాన రహదారిపై వ్యూహాత్మకంగా ఏర్పాటు చేసిన ఈ చలివేంద్రాన్ని డోర్నకల్ తహసిల్దార్ రాఘవరెడ్డి ఘనంగా రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ప్రతిరోజూ ఈ మార్గంలో ప్రయాణించే వాహనదారులు, పాదచారులు, కార్మికులు, దూరప్రాంతాల నుంచి వచ్చే ప్రయాణికులకు తాగునీటి సౌకర్యం అందుబాటులోకి సంతోషం కల్పించిందని స్థానికులు తెలిపారు ఈ సందర్భంగా తహసిల్దార్ రాఘవరెడ్డి మాట్లాడుతూ...వేసవి ఉష్ణోగ్రతలు రోజురోజుకు పెరుగుతున్న ప్రస్తుత పరిస్థితుల్లో ఇలాంటి చలివేంద్రాలు ప్రజలకు ప్రాణాధారంగా మారుతున్నాయని అన్నారు. దాహార్తిని తీర్చడమే కాకుండా, ప్రయాణికులకు తాత్కాలిక విశ్రాంతి కల్పించే ఈ కార్యక్రమాలు సమాజంలో మానవత్వాన్ని ప్రతిబింబిస్తున్నాయని పేర్కొన్నారు. అలాగే ప్రభుత్వం జారీ చేసిన జీవో నెంబర్ 5 ప్రకారం ఎండల తీవ్రత వల్ల ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు రూ. 5 లక్షల ఆర్థిక సహాయం అందజేస్తున్నట్లు ఆయన స్పష్టం చేశారు. ప్రజలు వేడి తీవ్రతను తక్కువ అంచనా



వేయకుండా జాగ్రత్తలు పాటించాలని సూచించారు. గత ఐదు సంవత్సరాలుగా తన తల్లిదండ్రుల స్మారకార్థం రామనబోయిన రాజు నిరంతరం సేవా కార్యక్రమాలు నిర్వహించడం గొప్ప విషయమన్నారు చలివేంద్రాలు, అన్నదానాలు వంటి కార్యక్రమాల ద్వారా గ్రామంలో సేవా స్ఫూర్తిని పెంపొందిస్తున్న ఆయనను గ్రామస్తులు ప్రశంసించారు. ఈ కార్యక్రమం గ్రామంలో సేవా భావనను పెంచడమే కాకుండా, యువతకు స్ఫూర్తినిచ్చే ఉదాహరణగా నిలిచింది. మండుతున్న ఎండల్లో దాహంతో అలమటించే వారికి చల్లని నీరు అందిస్తూ, "మానవత్వమే మతం" అనే సందేశాన్ని ఈ చలివేంద్రం చాటుతున్నారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రాయల వెంకటేశ్వరావు, మాజీ సర్పంచ్ రాయల వెంకట బాబు, వార్డు సభ్యులు సుధాకర్ బడేటి శ్రీను,,కాడెం బాబు,దేశని ఉపేందర్,వంగల వెంకయ్య, జర్పుల వెంకన్న,నాగేష్, ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు

# సమస్యల పరిష్కారమే ప్రభుత్వ లక్ష్యం



**కొత్తగూడ, ఏప్రిల్ 16 ప్రజాజ్యోతి :**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వఆదేశాల మేరకు,జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ సూచనల ప్రకారం. కొత్తగూడ మండలం లోని రైతువేదికలో గురువారం రోజున ప్రజాపాలన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి మండల ప్రత్యేక అధికారి, తహశీల్దార్ మరియు డీఎల్పీఓ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పంచాయతీ రాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖ డైరెక్టర్ చల్ల నారాయణ రెడ్డి , కొత్తగూడ ఎంపీడీఓ,ఎంపీఓ మరియు అన్ని శాఖల మండల స్థాయి అధికారులు ఈ కార్యక్రమం లో పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్ర గీతాలాపనతో కార్యక్రమం అధికారికంగా ప్రారంభమైంది. అనంతరం గౌరవ ముఖ్యమంత్రి గారి సందేశాన్ని ఎంపీడీఓ గారు చదివి వినిపించారు. అనంతరం మండలంలో కొనసాగుతున్న వివిధ అభివృద్ధి పనులు, వాటి అంచనా వ్యయం మరియు అందుతున్న సేవలపై అధికారులతో సుదీర్ఘంగా చర్చించారు. రైతు బీమా, రైతుబంధు, కొత్తరేషన్ కార్డులు మరియు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు వంటి కీలక అంశాలపై లబ్ధిదారులతో నేరుగా మాట్లాడారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు ప్రభుత్వం అందిస్తున్న సహకారం పట్ల పూర్తి సంతృప్తిని వ్యక్తం చేశారు. మరియు వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని తాగునీటి ఎద్దడి రాకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. మిషన్ భగీరథ మరియు గ్రిడ్ ఏఈఈ లు మాట్లాడుతూ.. మండలంలో బల్క్ వాటర్ సప్లైలో ఎలాంటి అంతరాయం లేదని, నీటి సరఫరా సజావుగా సాగుతుందని స్పష్టం చేశారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా మండల వ్యాప్తంగా సింగిల్ యూజ్ ప్లాస్టిక్ను పూర్తిగా నిషేధిస్తూ ఈ వేదికపై ఏకగ్రీవ తీర్మానం ఆమోదించారు. ప్లాస్టిక్ రహిత మండలంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండలంలోని సర్పంచ్లు, పంచాయతీ కార్యదర్శులు, వివిధ పథకాల లబ్ధిదారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం సుమారు 200 మందికి మధ్యాహ్న భోజన సౌకర్యం కల్పించారు.



# రైల్వే విస్తరణ బాధితులకు అండగా ఎమ్మెల్సీ అంజి రెడ్డి

**రామచంద్రాపురం**
స్థానిక రైల్వే ట్రాక్ విస్తరణ పనుల కారణంగా ఇళ్లు కోల్పోతున్న బాధితులకు ఎమ్మెల్సీ సి. అంజి రెడ్డి భరోసా ఇచ్చారు. గురువారం ఆయన బండ్లగూడ ప్రాంతంలోని బాధిత కుటుంబాలను స్వయంగా కలిసి, వారి ఆవేదనను అడిగి తెలుసుకున్నారు. రైల్వే పనుల వల్ల నివాసాలు కోల్పోతున్నామని, తమకు ప్రభుత్వం నుండి డబుల్ బెడ్రూమ్ ఇళ్లు లేదా ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా ఆశ్రయం కల్పించాలని బాధితులు ఈ సందర్భంగా ఎమ్మెల్సీని కోరారు. తక్షణమే తమకు ప్రత్యామ్నాయం చూపాలని వారు విజ్ఞప్తి చేశారు. బాధితుల పరిస్థితిపై సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్సీ అంజి రెడ్డి, వెంటనే రైల్వే అధికారులతో ఫోన్లో మాట్లాడారు. క్షేత్రస్థాయిలో ఉన్న పరిస్థితులను వారికి వివరించి, బాధితులకు న్యాయం చేయాలని సూచించారు. అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ గృహ నిర్మాణ పథకాల ద్వారా లబ్ధి చేకూరేలా కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు.

# మున్సిపల్ చైర్మన్ చాంబర్‌లో కాంగ్రెస్ యువ నాయకుడికి అవమానం




**డోర్నకల్ ఏప్రిల్ 16 ప్రజా జ్యోతి:-**
డోర్నకల్ మున్సిపాలిటీలో నిర్వహించిన ప్రజా పాలనా - ప్రగతి ప్రణాళిక కార్యక్రమం సందర్భంగా కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు దాసరి నాని యాదవ్‌కు అవమానం జరిగిన ఘటన స్థానికంగా కలకలం రేపింది. కార్యక్రమం అనంతరం మున్సిపల్ చైర్మన్ చాంబర్‌లో జరిగిన ఈ ఘటనలో, నాని యాదవ్ కుర్చీలో కూర్చున్న సమయంలో మున్సిపల్ వైస్ చైర్మన్ భర్త మాదా శ్రీను కావాలని లేపినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ పరిణామంతో అందరి సమక్షంలో తనకు అవమానం జరిగిందని నాని యాదవ్ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంపై స్పందించిన నాని యాదవ్, ప్రజాప్రతినిధుల మధ్య పరస్పర గౌరవం ఉండాలని, ఇలాంటి సంఘటనలు పార్టీ ప్రతిష్టను దెబ్బతీస్తాయని పేర్కొన్నారు. ఈ ఘటనపై స్థానిక రాజకీయ వర్గాల్లో చర్చ మొదలై, నేతల ప్రవర్తనపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

## సీనియర్ జర్నలిస్ట్ రాంబాబు గారి పుట్టినరోజు సందర్భముగా మైనార్టీ సీనియర్ నాయకులు

మహమ్మద్ ఆబిద్ రాంబాబు గారికి వారి నివాసంలో శాలువాతో గజమాలతో సన్మానించి ఇటువంటి పుట్టిన రోజులు ఇంకా ఎన్నో జరుపుకోవాలని కోరుకుంటూ మీ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో ఎండి ఉమర్ ఎండి హుస్సేన్ పాల్గొని పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.

## గ్రామస్థాయిలో ప్రజలకు సమస్యలపై వెంటనే పరిష్కారం చూపే విధంగా కార్యాచరణ సాగాలి

**ప్రతి పథకం ప్రజలకే చేరాలి**

**99 రోజుల కార్యాచరణలో వేగంగా అభివృద్ధి**

**ఎంపీడీవో వేణుగోపాల్**

**కొండాపూర్ ప్రజా జ్యోతి :**
ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రధాన కార్యక్రమం ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99-రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా కొండాపూర్ మండల సభను గురువారం మండల కేంద్రంలో ఉన్న రైతు వేదిక, మండల కేంద్రం లో నిర్వహించారు. మండలంలోని సర్పంచ్‌లు, ఉపసర్పంచ్‌లు, ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజలు, లబ్ధిదారులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి డాక్టర్ వైద్యనాథ్, ఎంపీడీవో వేణుగోపాల్, వ్యవసాయ అధికారి గణేష్, విద్యుత్ శాఖ పంచాయతీరాజ్ శాఖ అంగన్వాడి సూపర్వైజర్లు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీడీవో వేణుగోపాల్ మాట్లాడుతూ,"ప్రజా పాలన--ప్రగతి ప్రణాళికలో భాగంగా ప్రభుత్వం రూపొందించిన 99 రోజుల కార్యాచరణ ప్రణాళికను క్షేత్రస్థాయిలో అమలు చేస్తూ, ప్రతి పథకం అర్హులైన లబ్ధిదారులకు అందేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలి. గ్రామస్థాయిలో ప్రజలకు సమస్యలపై వెంటనే పరిష్కారం చూపే విధంగా కార్యాచరణ సాగాలి" అని స్పష్టం చేశారు. పథకాలపై వివరాలు వివిధ శాఖల ద్వారా అమలు చేస్తున్న ప్రభుత్వ సంక్షేమ పథకాలు, వాటి ద్వారా లబ్ధి పొందిన కుటుంబాలు, అర్హుల గుర్తింపు తదితర అంశాలపై సంబంధిత శాఖల అధికారులు వివరించారు. పథకాల ద్వారా లబ్ధి పొందిన లబ్ధిదారులు తమ అనుభవాలను పంచుకుంటూ,ప్రభుత్వ సహకారం వల్ల తమ జీవన ప్రమాణం మెరుగుపడిందని, ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు అవకాశం లభించిందని తెలిపారు. అభివృద్ధే లక్ష్యం ప్రభుత్వ పథకాల అమలు, సమస్యల పరిష్కారం, ప్రజా సంక్షేమం అంశాలపై స్పష్టమైన అవగాహన ఏర్పడిందని అధికారులు తెలిపారు. 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా మండలంలో అభివృద్ధి పనులు మరింత వేగవంతం చేయాలని నిర్ణయించారు.